క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

సిరికొండ: మండలంలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న హెడ్ కుక్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి షేక్ పర్వీన్ బుధవారం తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు సర్టిఫికెట్లతో ఈ నెల 5న పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ధర్పల్లిలో..

ధర్పల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న రెండు వంట మనుషుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారి జి సుమలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుభవం ఉన్న మహిళలు రెండు రోజుల్లో పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చేనేత కార్మికులకు రుణమాఫీ

నిజామాబాద్‌రూరల్: తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు రూ.33 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై చేనేత రాష్ట్ర సమన్వయ కర్త సిలివేరి గణేశ్ బుధవారం హర్షం వ్యక్తం చేసి సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సీఎం ఇచ్చిన హామీల్లో భాగంగా చేనేత కార్మికులకు సకాలంలో రుణ మాఫీ చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య టెక్స్‌టైల్స్ 2025–26 బడ్జెట్‌లో చేనేత కార్మికులకు రూ.33 కోట్లు రుణాలను మాఫీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కళాశాలల బంద్



ధర్పల్లి: మండల కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలల బంద్ నిర్వహించారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల అధ్యక్షుడు మారుపాక రాజేశ్, రిషిత్, విష్ణు, తరుణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యవర్గం ఎన్నిక



సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేగావత్ మోహన్, ఉపాధ్యక్షుడిగా గురిజాల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా పిపావత్ జగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, సంతోష్‌నాయక్, భూపతి, గజన్‌లాల్, దరిసింగ్, ఉమ్లా, నాసీలాల్, జీవన్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై కేంద్రం వివక్ష



సమావేశంలో మాట్లాడుతున్న దేవరాం

సిరికొండ: రైతాంగంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవరాం అన్నారు. మండలంలోని రావుట్లలో సంఘం మండల ప్రథమ మహాసభను బుధవారం నిర్వహించారు. దేశంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కార్పొరేట్ల అప్పులను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల అప్పులను మాత్రం రద్దు చేయడం లేదని విమర్శించారు. పలు అంశాలపై చర్చించారు. నాయకులు రామకృష్ణ, నారాగౌడ్, రమేశ్, సురేశ్, బాబన్న, దామోదర్, రాజేశ్వర్, లింబాద్రి, భూమగౌడ్, ఆశిష్, సాయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,400	వెండి(కిలో)	1,11,000
22 క్యారెట్స్	90,835	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	30	50
చిక్కుడుకాయ	100	150	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	80	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	30	50
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	50	80
పుదీనా	60	90	గోరుచిక్కుడు	30	60
క్యాప్సికం	50	90			

–సుభాష్‌నగర్

కాలుష్యరహిత ఇందూరుగా మారుద్దాం

- తడి – పొడిచెత్త వేర్వేరుగా సేకరించాలి
- కార్మికులు సురక్షిత విధానాలు పాటించాలి
- చెత్త సేకరణలో అలసత్వం వద్దు
- ట్రెయినీ కలెక్టర్ కరోలియన్ చింక్షియాన్ మావీ



సదస్సులో మాట్లాడుతున్న ట్రెయినీ కలెక్టర్ కరోలియన్ చింక్షియాన్ మావీ

నిజామాబాద్ సిటీ: ఇందూరును కాలుష్య రహితంగా మార్చేందుకు పారిశుధ్య కార్మికులు విశేష కృషి చేయాలని ట్రెయినీ కలెక్టర్ కరోలియన్ చింక్షియాన్ మావీ అన్నారు. బుధవారం నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో పారిశుధ్య కార్మికులకు చెత్త సేకరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ట్రెయినీ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాలుష్యాన్ని నివారించినప్పుడే మానవాళి మనుగడ సాధ్యమవుతుందన్నారు. వాయుకాలుష్యం, జలకాలుష్యం, శబ్ద కాలుష్యం కన్నా చెత్త నిల్వ వల్ల వచ్చే అనర్థాలు చాలా ఎక్కువగా ఉన్నాయన్నారు. చెత్తను సేకరించేటప్పుడు తడి, పొడి, హానికర చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. తడి, పొడి చెత్తను ఎలా వేరు చేయాలో కార్మికులు ప్రజలకు వివరించాలన్నారు. డంపింగ్ యార్డుకు తరలించిన చెత్తతో బయోగ్యాస్ తయారు చేసి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. చెత్తను సేకరించే సమయంలో కార్మికులు సురక్షిత విధానాలు పాటించాలని, అలసత్వం వహించవద్దని సూచించారు. సదస్సులో మున్సిపల్ ఈఈ మురళీమోహన్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఎం రవిబాబు, అసిస్టెంట్ కమిషనర్ జయకుమార్, శానిటరీ సూపర్‌వైజర్ సాజిద్ అలీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సునీల్, శ్రీకాంత్, సాదుల్లా, కృష్ణ, జవాన్లు, మెప్మా సీవోలు అశోక్, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

బల్దియా అధికారులతో సమావేశం

నగరంలోని బల్దియా కార్యాలయంలో ట్రెయినీ కలెక్టర్ కరోలియన్ చింక్షియాన్ మావీ తన చాంబర్‌లో డిప్యూటీ కమిషనర్ ఎం రవిబాబు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు జయకుమార్, ఎంఏ నజీర్‌లతో బుధవారం సమావేశమయ్యారు. బల్దియాలో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అకౌంట్స్ విభాగం వారితో ఉద్యోగుల వివరాలు ఆరా తీశారు. శానిటేషన్, రెవెన్యూ, అకౌంట్స్, టౌన్‌ప్లానింగ్ సిబ్బందితో మాట్లాడారు. ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నగరంలో జరుగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

బైకు ర్యాలీని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఐక్య వామపక్ష నాయకులు

నిజామాబాద్ సిటీ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐక్య వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 9న నిర్వహించే సమ్మె, 5న చేపట్టే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నూర్జహాన్, ఓమయ్య, ముస్కె సుధాకర్, మల్లికార్జున్, శివ పాల్గొన్నారు.



ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

సమ్మె నోటీసు అందజేత

డిచ్‌పల్లి: సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల కార్మికులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి జేపీగంగాధర్ పిలుపునిచ్చారు. బుధవారం డిచ్‌పల్లి ఎంపీడీవో బుక్య లింగం నాయక్‌కు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో శ్యాంసన్, సాయిలు, లక్ష్మి, గంగామణి, గంగాధర్, రాజన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓడిపోతాననే అక్కసుతోనే విమర్శలు



సమావేశంలో మాట్లాడుతున్న ధన్‌పాల్ శ్రీనివాస్ గుప్తా

నిజామాబాద్‌నాగారం: పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న పురుషోత్తం గుప్తా ఓడిపోతాననే అక్కసుతోనే తనపై అకారణంగా విమర్శలు చేస్తున్నాడని ధన్‌పాల్ శ్రీనివాస్‌గుప్తా అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆర్యవైశ్య పట్టణ సంఘానికి ఓ ఘనమైన చరిత్ర ఉందని, దానికి కించపరిచేలా మాట్లాడిన పురుషోత్తం వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాను పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండడమే కాకుండా సంఘ సభ్యులకు చేదోడువాదోడుగా ఉంటున్న తనపై అకారణంగా విమర్శలు చేయడం తగదన్నారు. జిల్లాలో ధన్‌పాల్ అంటేనే ఒక బ్రాండ్ అని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ఫ్యామిలీ తమదని పేర్కొన్నారు. ఆర్యవైశ్య పట్టణ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నానని ఈ ఎన్నికల్లో తన ప్రత్యర్థి పురుషోత్తం గుప్తా ఓటమి భయంతోనే తనపై విమర్శలు చేస్తున్నాడని అన్నారు. ఈ నెల 6న నిర్వహించే ఆర్యవైశ్య పట్టణ ఎన్నికల్లో సంఘ సభ్యులు తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస్ గుప్తా, పెద్ది జగదీశ్వర్ గుప్తా, పబ్బ రాజగుప్తా, బరుడువార్ అనిల్ గుప్తా, వీరమల్లి రమేశ్ గుప్తా, దొంతుల రాజాప్రతాప్‌గుప్తా, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో ఇంటర్ కీలకం

- మెరుగైన ఫలితాలు సాధించాలి
- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం



కోటగిరిలో మాట్లాడుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

రుద్రూర్ : విద్యార్థి దశలో ఇంటర్ కీలకమైందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం వనమహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. అనంతరం కళాశాలను సందర్శించి ప్రగతి, విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ప్రిన్సిపాల్, అధ్యాపకుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తుంటే సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత లేదా అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని, మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవి కుమార్, తహసీల్దార్ గంగాధర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, సింగిల్ విండో చైర్మన్ కూచి సిద్దు, నాయకులు కొట్టం మనోహర్, పుప్పాల శంకర్, ఏజాజ్‌ఖాన్, పత్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1 కన్నప్ప-10.40,3.40,7.10, 10.35
స్క్రీన్-2 కుబేర(తెలుగు)-10.30, 1.55
మార్గన్(తెలుగు)-5.25, 10.50
స్క్రీన్-3 కన్నప్ప(తెలుగు)-12.25
కుబేర(తెలుగు)-3.50, 7.15, 10.40
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 కన్నప్ప(తెలుగు)-11.20, 3.00, 6.40, 10.20
స్క్రీన్-2 కుబేర(తెలుగు-11.40, 3.20, 7.00, 10.40
స్క్రీన్-3 ఎఫ్ వన్ (తెలుగు)-10.05,1.20
మార్గన్(తెలుగు)-4.35
ఎఫ్ వన్ (ఇంగ్లిష్)-7.25, 10.40
స్క్రీన్ -4 సితారే జమీన్ పర్ (హిందీ)-10.10, 4.30, 10.50
మా (హిందీ)-1.35, 7.55
విజయ్ కుబేర దేవి కన్నప్ప
నటరాజ్ మా (హిందీ) లలితామహల్ మార్గన్

రోడ్లను ఆక్రమిస్తూ వ్యాపారాలు



కంఠేశ్వర్ ప్రాంతంలో రోడ్డుమీద నిలిపి ఉంచిన తోపుడు బండ్లు

- పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు
- ఇబ్బందిపడుతున్న వాహనదారులు



పాత కలెక్టరేట్ వద్ద..

నిజామాబాద్ సిటీ: ఇందూరు రోడ్లు ఇరుకుగా మారుతున్నాయి. దీనికి తోడు వీధి వ్యాపారులు వారికి కేటాయించాల్సిన స్థలాల్లో కాకుండా ప్రధాన రోడ్లపైకి వచ్చి విక్రయాలు జరుపుతుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు ట్రాఫిక్ పోలీసులు, బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. వీధి విక్రయదారులు తమ వ్యాపారాలు తోపుడ బండ్లు, తాత్కాలిక వాహనాలపై (మూవెబుల్) కదిలేటట్లు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వహించుకోవాలి. వీటిలో పండ్లు, కూరగాయాలు వంటి వాటివి ముఖ్యమైనవి. వీటిలో ఖలీల్‌వాడీ, హైదరాబాద్ రోడ్డు, కుమార్‌గల్లి, పూసలగల్లి, గాంధీచౌక్, నెహ్రూపార్కు, రైల్వేస్టేషన్, బస్టాండ్, వినాయక్‌నగర్, బోధన్ బస్టాండ్, అర్సపల్లి వంటి ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనే వీధి వర్తకులు, తోపుడు బండ్లవారు తమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

పర్మినెంట్ సెటప్

రోజువారి వ్యాపారాలు చేసుకునే వీధివర్తకులు కొందరు తమ స్థానాలను పర్మినెంట్ సెటప్ ఏర్పాటు చేసుకుంటున్నారు. బల్దియా అధికారుల అనుమతి లేకున్నా ఒకేచోట రోడ్డుమీద శాశ్వతంగా వ్యాపారం చేస్తున్నారు. కంఠేశ్వర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రహరీ ఆనుకుని పదుల సంఖ్యలో పండ్ల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కొందరు, రైల్వేస్టేషన్ వద్ద పాన్‌షాపులు, టైర్ పంక్చర్ దుకాణాలు, వినాయక్‌నగర్ వద్ద రోడ్డుమీదనే శాశ్వత స్థలాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. తిలక్ గార్డెన్ కాంప్లెక్స్‌కు సంబంధించిన ఫుట్‌పాత్‌లపై టీ హోటళ్లు, ఐస్‌క్రీం పార్లర్‌లు, మధ్యాహ్న భోజనాల స్ట్రీట్ ఫుడ్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. బస్టాండ్ వద్ద, రైల్వేస్టేషన్ ఎదురుగా టీ హోటళ్లతోపాటు పూలు, పండ్ల వ్యాపారులది ఇదే తంతు. వీరి వ్యాపారాలతో ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలుగుతోంది.

పట్టించుకోని అధికారులు

పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లను కొందరు నిర్వాహకులు తమ వ్యాపార స్థావరాలుగా మార్చుకుంటున్నారు. స్పందించాల్సిన బల్దియా అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదు. టౌన్‌ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. బల్దియాలోని టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆక్రమణలపై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇద్దరు ఏసీపీలు, ఒక టీపీవో, ముగ్గురు టీపీఎస్‌లు, 8 మంది బీపీవోలు, చైన్ మెన్‌లు ఉన్నారు. ఇంత పెద్ద వ్యవస్థ ఉన్నా ఆక్రమణలను మాత్రం తొలగించడం లేదు. అసలు ఆక్రమణల వైపు వెళ్లడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

ట్రాఫిక్ ఫ్రీ నగరంగా మార్చాలి



ఇందూరులో ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురవుతున్నాయి. పాదచారులకు తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. ఖలీల్‌వాడీ, బస్టాండ్ ప్రాంతాల్లో రోడ్లమీదనే పండ్ల వ్యాపారాలు చేస్తున్నారు. ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలుగుతోంది. అధికారులు పట్టించుకోవడం లేదు. ట్రాఫిక్ ఫ్రీ నగరంగా మార్చాలి. – ముస్కె సుధాకర్, గంగాస్థాన్‌వాసి

ఆక్రమణలు తొలగిస్తాం



బల్దియా అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు. ఫుట్‌పాత్‌లు ఆక్రమించవద్దు. ఫుట్‌పాత్‌ల మీద తాత్కాలికంగా వ్యాపారాలు చేసుకోవచ్చు. పర్మినెంట్ సెటప్ వేయవద్దు. వాటిని వెంటనే తొలగిస్తాం. నగరవాసులు అధికారులకు సహకరించాలి.

– శ్రీనివాస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్

అడ్వకేట్ ఎన్‌రోల్‌మెంట్ రద్దు

- నకిలీ సర్టిఫికెట్‌తో ప్రాక్టీస్ చేస్తున్నందుకు చర్యలు

నిజామాబాద్ లీగల్: నకిలీ సర్టిఫికెట్లతో తెలంగాణ బార్ కౌన్సిల్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్న తొమ్మిది మంది అడ్వకేట్ల సభ్యత్వాన్ని తెలంగాణ బార్ కౌన్సిల్ రద్దు చేసింది. ఈ మేరకు బార్ కౌన్సిల్ సెక్రటరీ వి నాగలక్ష్మి ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ తొమ్మిది మందిలో నిజామాబాద్ నగరానికి చెందిన అజార్ శ్రావణ్ కుమార్(టీఎస్/1359/2008) అనే అడ్వకేట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు బార్ కౌన్సిల్ తెలిపింది. నకిలీ సర్టిఫికెట్లతో తెలంగాణ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నట్లుగా తనిఖీల్లో బయటపడడంతో సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు కౌన్సిల్ సెక్రటరీ నాగలక్ష్మి పేర్కొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నిజామాబాద్‌రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని శంకర్ భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మాణిక్ భవన్ ఉన్నత పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడం నాతోనే ప్రారంభమవుతుంది' అనే అంశంపై 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ఏడుగురి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి తెలిపారు. కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ కార్యదర్శి పి రాఘవేందర్, అంకం రాజేందర్, పూర్వ అధ్యక్షుడు చింతల గంగాదాస్, హెచ్‌ఎంలు రమేశ్, మల్లేశం, సభ్యులు పాల్గొన్నారు.

కార్మికులకు రెయిన్ కోట్స్ పంపిణీ



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లిలో పారిశుధ్య కార్మికులకు గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ బుధవారం రెయిన్ కోట్స్‌ను పంపిణీ చేశారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వర్షంలో తడవకుండా ఉండేందుకు రెయిన్ కోట్స్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రజత్, బిల్ కలెక్టర్లు సంతోష్, రాము, కంప్యూటర్ ఆపరేటర్ శ్యాంసన్, సిబ్బంది బాబా, నర్సయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమోద్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రాయ్ వైద్యసేవలు స్ఫూర్తిదాయకం



వైద్యులను సన్మానిస్తున్న సభ్యులు

నిజామాబాద్‌నాగారం: బీసీ రాయ్ పేదల ప్రజల వైద్యం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన అందించిన వైద్య సేవలు రానున్న తరానికి స్ఫూర్తిదాయకమని యాక్షన్ కమిటీ జాతీయ వైద్యుల సంఘం చైర్మన్ డాక్టర్ రవీంద్రరెడ్డి అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం బుధవారం ఐఎంఏ హాల్‌లో నిర్వహించారు. డాక్టర్ బీసీ రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రజల ప్రాణాలను రక్షించడానికి అత్యవసరమైన సమయంలో వైద్యులు తమ ప్రాణాలకు లెక్కచేయకుండా సేవలందిస్తున్నారని ఐఎంఏ ప్రధాన కార్యదర్శి విక్రంరెడ్డి అన్నారు. అనంతరం వైద్యులు శ్రీహరి, రాంగోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సురేందర్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు హరీశ్ స్వామి, విశాల్, విక్రంరెడ్డి, రాజేందర్ సూరిసీడు, దామోదర్ రావు, కొట్టూర్ శ్రీశైలం, రషీద్ అలీ, దీపక్ రాథోడ్, వినయ్ కుమార్, ఈఎల్‌ఎన్ స్వామి, వినోద్‌కుమార్ గుప్తా, రవీంద్ర నాథ్ సూరి, జీవన్‌రావు, నరేంద్ర, జయ ప్రకాశ్, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

నిజామాబాద్‌రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని శ్రీచైతన్య బ్రాంచ్–2 ప్రిన్సిపాల్ సీహెచ్ లతాగౌడ్ తెలిపారు. బుధవారం నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న శ్రీచైతన్యబ్రాంచ్–2లో వనమహోత్సవం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో వివిధ రకాల పువ్వులు, పండ్ల మొక్కలను నాటారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి ఆవరణలో మొక్కలను నాటడంతోపాటు దానిని సంరక్షించాలని సూచించారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పాఠశాల డీన్ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

AYESHA COLLEGE OF EDUCATION
(D.El.Ed.) Telugu & English Medium
Mallaram (V), Nizamabad (M & Dist.)
Phone No: 9848621050
Recognised by NCTE & SCERT, T.G.
Management Quota Telugu & English Medium
Seats are available under 'B' Category
Course: D.El.Ed. Batch: 2025-2027
Last Date: 08-07-2025 (Tuesday)
Eligibility: TGDEECET-2025 Qualified & Intermediate / TOSS (Inter) pass with 50% Marks, SC/ST/PHC Candidates with 45% Marks are Eligible.
Sd/- Secretary & Correspondent

సీపీని కలిసిన ఇస్కాన్ ప్రతినిధులు



సీపీకి ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఇస్కాన్ ప్రతినిధులు

నిజామాబాద్‌రూరల్: ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 4న శ్రీ జగన్నాథ రథయాత్రకు సంబంధించి ఆహ్వానాన్ని బుధవారం పోలీస్‌కమిషనర్ సాయిచైతన్యకు ఇస్కాన్ ప్రతినిధులు అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రం నిర్వహిస్తున్న సేవా, శిక్షణ కార్యక్రమాలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించారు. వేసవిలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా వెళ్లిన సమయంలో ఎంతో ప్రశాంతత, భక్తి అనుభూతి చెందినట్లు సభ్యులకు తెలిపారు. జగన్నాథ రథయాత్ర వైభవోపేతంగా నిర్వహించడం కోసం తన పూర్తి సహాయ సహకారాలు, పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. సీపీని కలిసిన వారిలో ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రం అధ్యక్షుడు రామానందరాయ్ ప్రభుదాస్, స్వామి యాదవ్, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ జి. రాంబాబు : 9849180084
నిజామాబాద్ రూరల్ ఎం. రాజేందర్ : 9966958559
బాల్కొండ ప్రదీప్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899